MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 28 -04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


### పటాన్‌చెరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

# జెండా ఆవిష్కరణలతో ఉత్సాహభరిత వాతావరణం

- ఆదర్శ్ రెడ్డి పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత హుషారు
- అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసిన బీఆర్ఎస్ నాయకత్వం
- రైతు సంక్షేమ పథకాలపై ప్రత్యేకంగా ప్రస్తావన
- మహిళా సాధికారత, యువత ఉపాధిపై దృష్టి
- ప్రజల విశ్వాసమే బీఆర్ఎస్ బలం: నాయకులు
- తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ కీలక పాత్ర
- భవిష్యత్తులో మరింత సేవ చేయడమే లక్ష్యం



### గోవధ నిషేధ చట్టాన్ని కచ్చితంగా

# అమలు చేయాలి

**తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేసిన బీజేపీ నాయకులు**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**

ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేసి, గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా “గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్” పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో అమీన్పూర్ తహసీల్దార్ వెంకటేష్, రామచంద్రాపురం తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గోవధ నిషేధ చట్టం ఉన్నప్పటికీ అమలు సక్రమంగా జరగడం లేదని అన్నారు. గోమాతను హైందవ సమాజం తల్లిగా భావిస్తుందని, అందుకే ప్రత్యేక గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

వ్యవసాయంలో గో ఆధారిత పద్ధతులను ప్రోత్సహిస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో గోమూత్రం, ఆవుపేడ వినియోగంపై పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాలని కోరారు.

గోవుల అక్రమ రవాణా, గో హత్యలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు విధించాలని, అవసరమైతే జీవిత ఖైదు వంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుంచి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోశాల ప్రధాన కార్యదర్శి విఠల్, సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.



# నీట్ 2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**

జిల్లాలో నిర్వహించనున్న నీట్ 2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించే ందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడు తూ... మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి



సాయం త్రం 5 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందు కోసం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పటాన్‌చెరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**
ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, కుమార్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య కురుమ, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, యువ నాయకులు పృథ్వీ రాజ్, సాయి చరణ్ గౌడ్, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ రాణి యాదవ్, బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ క్రాంతి, ఆర్‌సి పురం డివిజన్ ప్రెసిడెంట్ గోవింద్ యాదవ్, భారతీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ బూన్, సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, ఐలేష్ యాదవ్, మైనారిటీ నాయకులు అజీమ్, గౌస్, కుతుబుద్దీన్, జాకీర్, యువ నాయకులు మహేష్, నరేష్, వెంకట్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం వంటి ప్రధాన ప్రాజెక్టులు, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విద్యా--వైద్య రంగాల్లో సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిందని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాల్లో పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# నీట్ 2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**



అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న ఐడీ ప్రూఫ్‌ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచ్‌లు, బెల్ట్‌లు, చైన్స్, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగ్ తదితర ఆభరణాలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల అధికారులు, సెంటర్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, డీఎంహెచ్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్టీవో, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):**



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి డిప్యూటీ తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు స్థానిక సమస్యలు పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారులకు వచ్చిన తర్వాత గ్రామాల్లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని ఎక్కడికక్కడ పూర్వకపై ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమిష్టి సమస్యలైన రోడ్లు అంతర్గత రోడ్లు డ్రైనేజీ సమిష్టి భవనాలు లాంటి సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలు పెన్షన్లు అన్ని రకాల పెన్షన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రుణమాఫీ రైతుబంధు ఉచిత కరెంటు లాంటి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి అధికారులకు వచ్చే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని మాటలు తప్ప చేతలు లేవని మండల కేంద్రంలో గత పది సంవత్సరాల క్రితం డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మాణం చేయడం జరిగింది. ఆ ఇండ్లలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఉండడానికి సిద్ధంగా లేరని నిరుపేదలైన వారు కొంతమంది ఉన్న అందులో రాత్రివేళలో పాములు డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ప్రభుత్వాధికారులు పట్టించుకోవడంలేదని చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్ మండల కమిటీ నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి స్పెషల్ రెడ్డి మల్లెల శ్రీశైలం నాయకులు చంద్రయ్య పద్మా మంజుల పరశురాములు యాదయ్య యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

**చౌటుప్పల్,ఏప్రిల్ 27,క్రైమ్ మిర్రర్:**
గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని కోరుతూ గో ఆరాధన ఉద్యమ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చినుకని యువరాజు, మండల ప్రతినిధి గోగు రవి ఆధ్వర్యంలో గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి కి తహసీల్దార్ కార్యాలయం ద్వారా గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ డిప్యూటీ తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం, గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల ప్రశాంత్, గోపనబోయిన నరేష్, నరేష్, రుత్విక్, చెరుకు చందు,నాగేల్లి సందీప్,ఆర్య, బాలు, సందీప్, మలిగే ఉదయ్, పాపని సాయిగణేష్ ,సాయి,బీరు సింగ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ రియల్ ఎస్టేట్ ప్రారంభం

**కోదాడ, ఏప్రిల్ 27 ( క్రైమ్ మిర్రర్ )**
వ్యాపారపరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం కోదాడ అని, నాణ్యమైన సేవలతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం పట్టణంలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించి మాట్లాడారు.

ఈ సందర్భంగా యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఎదగాలని సూచించారు. తాము ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ కోదాడలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ తమ దుకాణంలో కొన్ని వస్తువులపై ఆకర్షణీయమైన తగ్గింపులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, భాస్కర్, నిర్వాహకులు శ్యామ్, హరినాథ్, సుబ్బారావు, ఇమ్మానియేల్, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఆకుల శివ ఆధ్వర్యంలో గ్రామంలో ఉత్సాహభరిత వేడుకలు**

**- అమర వీరులకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు**

**- గ్రామ అభివృద్ధిపై నాయకుల పిలుపు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శివ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకలు ఉదయం జెండా పతాక ఆవిష్కరణతో ప్రారంభమయ్యాయి. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆకుల శివ తన ప్రసంగంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన దీర్ఘకాల పోరాటాన్ని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, సాగునీటి అవసరం, ఉద్యోగావకాశాలు వంటి అంశాలపై జరిగిన ఉద్యమం వల్లే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందని వివరించారు. రాష్ట్ర ఏర్పాటుతో వచ్చిన అభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని చెప్పారు. అదేవిధంగా



గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటి లబ్ధిని ప్రజలు పూర్తిగా పొందేలా గ్రామస్థాయి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత సామాజిక సేవలో ముందుండాలని, గ్రామాన్ని శుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ విధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సూరారం గ్రామంలో ఐక్యత, సాంస్కృతిక గౌరవం, సామాజిక బాధ్యతలను మరింత బలపరిచేలా జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షుడు రత్న రమేష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు దేవులపల్లి కేశవ్ సలహాదారులు, బందెల వెంకటేష్, దుర్గం బాలమల్లు, మాజీ సర్పంచ్ నాగు లక్ష్మారెడ్డి, కుంభం లచ్చిరెడ్డి, రత్నాలచ్చిరెడ్డి, నాగుల తిరుపతి, బస్వ సతీష్, మందోట నరేష్, బసవ కిష్టయ్య, బందెల కిష్టయ్య, దామరకుంట శ్రీనివాస్, సంతోషం సత్యం, మేకల గట్టయ్య, పొలం రాజేష్ వడ్లకొండ రాజేష్, భూపెల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మునుగోడు మండల కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షుడు మందుల సత్యం అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు సత్యం పార్టీ జెండాను ఎగురవేశారు..ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు..గజ్జెల బాలరాజు గౌడ్, పొలగొని సైదులు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, పగిళ్ల సతీష్,,యడవల్లి సురేష్ కుమార్,ఎల్లంకి యాదగిరి,అద్దంకి జగన్,,గురుపాదం, దోటీ కర్ణాకర్,జిట్టగోని సైదులు,పందుల అంజి,గుర్రాల సురేష్, కట్కూరి శ్రీను,గాలి సైదులు, బండారు శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- పతాక ఆవిష్కరణ, తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులు**

**- రాష్ట్ర అభివృద్ధిపై నాయకుల ప్రసంగాలు**

**- కార్యకర్తలు, ప్రజల భారీ పాల్గొనిక**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కూరతోట రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం జెండా పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం కూరతోట రాకేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధనకు ఎన్నో త్యాగాలు జరిగాయని, ఆ త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మంథని మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత మాట్లాడుతూ తెలంగాణ



ఆవిర్భావం తర్వాత గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు కూడా చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, నియోజక వర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న, పోత వెంకట స్వామి,సిరంగీ రవి, సలీం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి



**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గో ఆరాధన ఉద్యమ ప్రతినిధి నాతి బిక్షపతి గౌడ్ మరియు గో ఉద్యమ నాయకులు అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి గవర్నర్ ముఖ్యమంత్రికి తహసీల్దార్ కార్యాలయం ద్వారా గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాతి బిక్షపతి గౌడ్ మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశి నాద్,ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం మరియు గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాద్ బీజేపీ ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్ ఆత్మకూరు(ఎం)ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ లోడి వెంకటేష్ మద్దెల బాలనసయ్య బబ్బురి లింగం బూడిద నర్సింహా తదితరులు పాల్గొన్నారు.వారు జై గోమాత జై జై గోమాత అని నినాదాలు చేశారు.

# ఉపాధి కూలీల సేవలో యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల

**మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీతో మానవత్వం చాటుకున్న సంతోష్ యాదవ్.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)**

మర్రిగూడ మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, తనదైన శైలిలో ప్రజలపై తనకున్న అభిమానాన్ని, సేవా నిబద్ధతను చాటుకున్నారు. “తన జీవితం ప్రజాసేవ కోసమే” అనే నినాదాన్ని అక్షరాలా నిజం చేస్తూ, మండుతున్న ఎండల తీవ్రతతో, ఇబ్బందులు పడుతున్న ఉపాధి హామీ కూలీల పట్ల ఆయన మానవత్వం చాటారు. ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలకు, ఉపశమనం కలిగించేలా సర్పంచ్ సంతోష్ యాదవ్ స్వయంగా వెళ్ళి చల్లటి మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన పరమావధని, ముఖ్యంగా కష్టపడి పనిచేసే కూలీల సంక్షేమం కోసం తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, కూలీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. సర్పంచ్ చూపిస్తున్న ఈ ఉదారతపై కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆశా వర్కర్లు ధనమ్మ, యాదమ్మ, వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటిపై బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తున్న బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి.



# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సాధనకు కీలక మలుపు

క్రైమ్ మిర్రర్,మంగపేట

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక మలుపుగా నిలిచిందని ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ మరియు మండల కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ పూల మాలలు వేశారు. మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాగరమేష్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల చేతిలో అణిచివేతకు గురైన తెలంగాణను కాపాడుకోవడానికి,ఎందరో యువకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అసువలు బాసిన అమర వీరుల త్యాగాల కలలను సాకారం చేసేందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ప్రారంభించి దాదాపు 13 ఏళ్లపాటు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించి,తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి,అన్నీ పార్టీల చేత జై తెలంగాణ అనిపించి పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదం పొందేలా చేసి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ



పథకాలను గుర్తు చేశారు. మరల సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకు రావాల్సిన బాధ్యత అందరి పై ఉందని పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్రీ శ్రీను,నాగ, కొత్తమల్లూరు గ్రామ అధ్యక్షుడు మునిగేల సాంబులు, మహేష్, నిట్టా శ్యాం ప్రసాద్, బాడిశ నవీన్, మహిళా నాయకురాలు కాటూరి సుగుణ,బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ గుడివాడ శ్రీహరి మునిగేల నరేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిగూడెంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సాయిగూడెం గ్రామంలో సోమవారం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబాటును నేతలకు వివరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్ రాజు, ఊదరి రాములు, బండి శీను, పుట్ట పవన్, కొండ చంద్రారెడ్డి, ఇంజరాజు, ముద్దేపాక నరసయ్య, ముద్దేపాక లక్ష్మయ్య, సంగీ స్వామి, చింతకాయల రవి, ముత్యం రామచందర్, అల్వాల బాలకృష్ణ, ఆలేటి శ్రీకాంత్, బోగారం మురళి, అల్వాల చంటి, ఆలేటి కర్ణాకర్, కట్టెగొమ్మల సిద్ధారెడ్డి, బీజని సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపురంలో ఘనంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపు మేరకు యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్ర వెంకటయ్య అండదండలతో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మన తెలంగాణ అస్తిత్వం మన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారథ్యంలో తెలంగాణను సాధించిన పార్టీ మన తెలంగాణ ఆత్మగౌరవం ప్రత్యేకంగా పార్టీ శ్రేణులు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కార్యకర్తలు ఒకరినొకరు తెలుపుకున్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబడి ఉంది కాబట్టి రాష్ట్రం 10 సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందని ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌడ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు మదర్ డైరీ మాజీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ కారింగుల కిష్టయ్య, శిఖ నరసింహులు, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరుప్పల నరేందర్, బరిగే రాజు, ఓరుగంటి శ్రీధర్ చారి, ఎండి ఇమామ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, దుద్దురు శ్రీశైలం, ఉచ్చేంతల రమేష్, గుజ్జ కనకరాజు, పెద్దమ్మల బాలయ్య, దాసరి మల్లేష్, పల్లెపాటి సత్యనారాయణ, గోపి వంశీ, తదితరులు పాల్గొన్నారు.



## బొక్క మల్లయ్య కుంటను పరిరక్షించాలనీ తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బిజెపి

**ఎఫ్ టి ఎల్ జోన్ పరిధిలోని దానికి సరిహద్దులు గుర్తించాలి**

**వెంచర్ పర్మిషన్లు ఇవ్వరాదంటున్న మండల బిజెపి నాయకులు**

ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27 (క్రైమ్ మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున తహసీల్దార్ కార్యాలయంలో మెమొరండాం ఇవ్వడం జరిగింది. బొక్క మల్లయ్య కుంటాను పరిరక్షించాలని ఎఫ్ టి ఎల్ జోను గుర్తించి హద్దులు నాటాలని ఎఫ్ టి ఎల్ జోన్ పరిధిలో వెంచర్ పర్మిషన్లను ఇవ్వరాదని బొక్క మల్లయ్య కుంటలోకి నీరు రాకుండా మట్టి పోయడాన్ని ఆపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ప్రధాన కార్యదర్శి నాతి



బిక్షపతి ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ మండల కోశాధికారి బూడిది నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య బిజెపి నాయకులు బబ్బూరి శివలింగం గౌడ్ మద్దెల బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బండి సదానందం నియామకం

హన్మకొండ, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ బండి సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి సదానందం మాట్లాడుతూ తన పనితీరును గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కాగా నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగారి కుమారస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## విశాల భారతిలో ఘనంగా వేసవి శిబిరం ప్రారంభోత్సవం

**చౌటుప్పల్, ఏప్రిల్ 27, క్రైమ్ మిర్రర్ :** శ్రీగాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశాల భారతి హై స్కూల్ లో సోమవారం సమ్మర్ క్యాంప్ కార్యక్రమంను పట్టణ కేంద్రంలోని వివిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా సమ్మర్ క్యాంపు ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు సుజాత శేఖర్, ఆంటోనీ, మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాసరెడ్డి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంటోనీ ఈ సమ్మర్ క్యాంప్ యొక్క 12 అంశాల గూర్చి వివరించారు . అనంతరం సుజాత శేఖర్ మాట్లాడుతూ... వేసవి సెలవులను వృధా చేయకుండా సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు చేస్తూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోనే విధంగా వేదిక్ మ్యాస్, చేతిరాత, విద్యార్థుల జ్ఞాపకశక్తి తినిపించే విధంగా విజ్ఞానాన్ని అందిస్తూ వారి సృజనాత్మకతను పెంచే విధంగా ఎన్నో కార్యక్రమాలను విద్యార్థులకు ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య కాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఆవుల అశోక్, ఆందోజు నాగభూషణం, మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సమ్మర్ క్యాంప్ కోఆర్డినేటర్ ఆంటోని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### యూనిటీ కళాశాలలో ఫార్మా సంకల్ప్ జాతీయ సదస్సు

**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్డాక్టర్ అంపటి శ్రీనివాస్ అధ్యక్షతన ఫార్మా సంకల్ప్ పురస్కరించుకొని సోమవారం ఘనంగా జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ ఫార్మసిటికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ టీ వి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫార్మా రంగాన్ని ఎంతో అభివృద్ధితో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఫార్మసీ చదువుకునే విద్యార్థులు తమ రంగంలో నైపుణ్యతను పెంచుకొని అత్యున్నత స్థానాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి నేషనల్ ఫార్మసిటికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ టీ వి నారాయణ,యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి, వివిధ కళాశాలల చైర్మన్లు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు”

**సేంద్రియ వ్యవసాయంపై అవగాహన -- మట్టిసంరక్షణపై సూచనలు**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**



హత్నూర మండలం చింతలచెరువు గ్రామంలో సోమవారం “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే మార్గాలు, ముఖ్యంగా యూరియా వినియోగాన్ని నియంత్రించే పద్ధతులు వివరించారు. పంట మార్పిడి, సేంద్రియ సాగు విధానాలు అనుసరించడం ద్వారా మట్టిని సంరక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రసాద్, శ్యాంసుందర్ బృందం భూమిలో ఆర్గానిక్ కార్బన్ శాతాన్ని అక్కడిక్కడే పరీక్షించి రైతులకు దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. హుస్సేన్, డా. పరుశురాం రైతుల సమస్యలను తెలుసుకొని వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. పంట మార్పిడి, ఆధునిక సాంకేతిక పద్ధతులతో ఆదర్శ సాగు చేపట్టి లాభదాయక వ్యవసాయం చేయాలని సూచించారు. అవసరమైన సాంకేతిక సహాయం కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత శివ, ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు మధు, బాబు, సమీర, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలూరి నర్సింలు, బయోడైవర్సిటీ సభ్యుడు లింగమల్ల వీరయ్య, చాపల భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి మనీషతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ నిధులు కార్మికులకే వినియోగించాలి

**సిఐటియు డిమాండ్ మెమోరాండం సమర్పణ**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:** ఈఎస్ఐ కార్పొరేషన్ నిధులను కార్మికుల సౌకర్యాల కోసం ఖర్చు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు ఎండి వాజిద్ అలీ డిమాండ్ చేశారు. ఈ మేరకు నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని ఈఎస్ఐసి కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ సిహెచ్ అనితకు మెమోరాండం అందజేశారు.

ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ... తెలంగాణలో ఈఎస్ఐ పరిధిలో సుమారు 25 లక్షల ఇన్సూరెన్స్ పర్సన్స్ ఉన్నారని తెలిపారు. 2024--25 సంవత్సరానికి కేవలం రూ.325 కోట్లు మాత్రమే కేటాయించగా, ఒక్కో ఐపీ మెంబర్‌కు సుమారు రూ.3000 మాత్రమే అందుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కార్మికుల ద్వారా సంవత్సరానికి రూ.725 కోట్లు ఈఎస్ఐకి వెళుతున్నప్పటికీ, కార్మికుల సంక్షేమానికి తగిన విధంగా ఖర్చు చేయడం లేదని విమర్శించారు.

మొత్తం నిధుల్లో 65 శాతం జీతభత్యాలకు ఖర్చు చేస్తూ, కేవలం 35 శాతం మాత్రమే కార్మికుల సౌకర్యాలకు వినియోగించడం దురదృష్టకరమన్నారు. ఈ నిధుల వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో 69 ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నప్పటికీ వాటి అభివృద్ధికి తగిన నిధులు ఖర్చు చేయడం లేదని విమర్శించారు. పటాన్‌చెరు, పటి, బొల్లారం, బొంతపల్లి, ఇస్నాపూర్, సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాల్లో డాక్టర్ల కొరత



తీవ్రంగా ఉందన్నారు. అలాగే అనేక కేంద్రాల్లో మందులు, సర్జికల్ సామగ్రి, మెడికల్ కిట్స్ కొరత ఉన్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిన ఐపీ కుటుంబాలకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ మందులు కేవలం నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉండడం వల్ల ఇతర ప్రాంతాల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

కార్మికుల నుంచి ప్రతినెల ఈఎస్ఐకు వెళ్లే నిధులను పూర్తిగా వారి సంక్షేమం కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఈఎస్ఐ సేవలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, నాయకులు బి.అర్జున్ పాల్గొన్నారు.

## జె ఏ సి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా బి ఆర్ ఎస్ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** బిఆర్ఎస్ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ ఉద్యమ నాయకుడు జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బద్దం పరశురాం రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ మల్కాజ్గిరి అభివృద్ధి పాలుపంచు కుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చేంతవరకు కేసీఆర్ వెంట నడిచి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, అమీనుద్దీన్, రాము యాదవ్, ఖలీల్, చిన్న యాదవ్, రామచర్ల నర్సింగ్, ఉపేందర్, నీలం సతీష్,



సైదులు, భాగ్యానంద్, ప్రభాకర్ రెడ్డి సిక్క ప్రభాకర్ గౌడ్, లక్ష్మీ ఆనంద్, సాయి గౌడ్ ఉషా సూరి, బాలకృష్ణ, మహేష్ గౌడ్, నవీన్ గోపాల్, నరహరి, హేమంత్, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, శ్రీకాంత్, సుధాకర్, నవీన్, ఉమాపతి, మల్లేష్, బాబన్న, నవీన్, శ్రీనివాస్,వాసు, నాగేష్, లక్ష్మణ్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 27, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు జండా ఆవిష్కరణ చేసి పండ్లు,స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు . 2014 సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్షని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో వచ్చే ఎన్నికలలో కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్, ఊదరి యాదయ్య,ఉడుగు మల్లేశం తాడూరి పరమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఎండి అక్తర్ పాషా, ఎండి మున్నా, జమీర్, చుక్క యాదయ్య, చేవగోని మహేష్ గౌడ్, నాగరాజు, ఆరుట్ల లింగస్వామి, జానీ యాదవ్, పూదరి శ్యాంసుందర్, గుండెబోయిన వెంకటేశం యాదవ్ , ఇమిడి ఈశ్వర్, ఊదరి రాజేష్, మున్నా, శివ ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు .

## నేడు ఖమ్మంలో జరిగే సామాజిక సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయండి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల జయప్రదం కోసం సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 57వ డివిజన్ లోనీ రమణగుట్ట ప్రాంతంలో విస్తృతంగా ఇంటి ఇంటికి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతుల సందర్భంగా జన జాతర కులరహిత సాంస్కృతిక జిల్లాస్థాయి ఉత్సవాలు ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదురుగా రమణ గుట్ట క్రింద ఓపెన్ గ్రౌండ్ లో 28 వ తేదీన మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించడం జరుగుతుందనీ ఈ ఆట పాట మాట కార్యక్రమంలో సామాజిక శక్తులు ప్రజా సంఘాలు అభ్యుదయ శక్తులు ప్రజలు అధిక సంఖ్యలో సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా వారు పిలుపునిచ్చారు.కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి పాపిట్ల సత్యనారాయణ కర్లకుంట నరేష్ గోపి సత్యం గుమ్మడి బిక్షం మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్వాసితులకు,రైల్వే లైన్లో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హత ఉన్న వారందరికీ ఇవ్వాలి
- భువనగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం ప్రాజెక్టులో భూములు,ఇండ్లు కోల్పోయిన,కోల్పోతున్న నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని, నడికుడి నుండి బీబీనగర్ వరకు రైల్వే లైన్లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రకటించి కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా గ్రామంలో ఇండ్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. సోమవారం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మండలంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో " ధర్నా " కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం తహశీల్దార్ జగన్ కి మెమోరాండం ఇచ్చినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలుగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వృత్తిదారులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇప్పుడు ఇస్తున్న డబ్బులకన్నా అదనంగా పెంచి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన ఎందుకు అదనంగా పెంచి నూతన పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అత్యంత కీలకంగా సాగు నీరు కోసం ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టుపై ఈ ప్రభుత్వం వివక్షత చూపుతుందని అన్నారు. కేవలం 500 కోట్ల రూపాయలు కేటాయిస్తే జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా భూమి సేద్యంలోకి వస్తుందని దానివల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. కొంతమేర నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో మండలంలో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని పలు దపాలుగా పోరాటాలు నిర్వహించిన పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఇప్పటికైనా మండలంలోని వివిధ గ్రామాల మధ్యన నిలిచిపోయిన లింకు రోడ్లను పూర్తి చేయాలని, నాగిరెడ్డిపల్లి దగ్గర హైవే రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టు నుండి వివిధ గ్రామాలకు నీళ్లు వెళ్లడానికి రైతుల పొలాల మధ్య నుండి కాలువలు తీశారు కానీ రైతులు కాలువలను దాటడానికి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టలేదని ఇప్పటికైనా ఆయా గ్రామాలలో కాలువల పైన బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామాలలో దోమల నివారణకు దోమల మందును పిచికారి చేయాలని, కోతుల భారీ నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని, భూ పంపిణీ నిషేధము ఎత్తివేసి ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలకు మరియు సాగు భూములకు పంపిణీ చేయాలని కోరారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఉన్న మంచినీటి ఎద్దడిని నివారించి తాగునీరు అందించాలని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు, సీసీ రోడ్లను, మురికి కాలువలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం తగిన సలహాలు సూచనలు తీసుకోవాలని అధికారులను కోరారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడగా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్ మండల కమిటీ సభ్యులు మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, ఎంపీ ఆర్పీ జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్, చీమలకొండూరు సీపీఎం శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, ఆయా గ్రామాలకు సంబంధించిన పార్టీ నాయకులు, ప్రజలు బండి శ్రీనివాస్, రాగుల పోషయ్య, కిష్టయ్య,తోటకూరి అయిలయ్య, సురుపంగ మల్లేష్, మోత్కుపల్లి స్వామి,సిలివేరు సత్యనారాయణ,బి. గణేష్, హరినాథ్,తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులోని అన్ని వార్డుల్లో అండర్ డ్రైనేజీ నిర్మించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్పంచుకు వినతిపత్రం

**సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత**



**ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం సోమవారం రోజున మోటకొండూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను పేరుకుపోయిన సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మరియు పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్ సంయుక్తంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో పలు వీధులలో సమస్యలను పరిశీలించడం జరిగిందని ప్రధానంగా కొన్ని వార్డులకే పరిమితంగా ఉన్న అండర్ డ్రైనేజీని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెరువు కట్టమీద బతుకమ్మ ఘాటు దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పార్కింగ్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్యాసింజర్ ఆటోలు బస్టాండ్ ముందు భాగంలో నీడకు పెడుతున్నారని వారికి ప్రత్యేకంగా ప్రైవేటు పార్కింగ్ స్థలాన్ని బస్టాండు సెంటర్లో ఎక్కడైనా సరే పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని అన్నారు.బస్టాండులో అసంపూర్తిగా ఉన్న బాత్రూంలకు పూర్తిగా మౌలిక వసతులు కల్పించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని బాబా చికెన్ సెంటర్ పక్కకు డ్రైనేజీ మీద సిసి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినదని ఈ గల్లి నుండి అవతల గల్లీకి పోవడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉన్నదని నడవలేకపోతున్నారని దానిమీద అండర్ డ్రైనేజీ మూతను తక్షణమే ఏర్పాటు చేయాలని వారు కోరారు.మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద గ్రామపంచాయతీ సిబ్బందితో నెలకు నాలుగు సార్లు పారిశుద్ధ్యం చేయించాలని పట్టణంలోని స్మశాన వాటికలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి సుందరీ కరణ చేయాలని వీటిపై ప్రభుత్వ అధికారులు గ్రామ సర్పంచి చొరవ చూపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బందెల పోచయ్య సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్ వంగపల్లి బాబు ఎస్కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్వాసితులకు, రైల్వే లైన్ లో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హత ఉన్న వారందరికీ ఇవ్వాలి
- భువనగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, ఏప్రిల్ 27(క్రైమ్ మిర్రర్):**
బస్వాపురం ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన, కోల్పోతున్న నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని, నడికుడి నుండి బీబీనగర్ వరకు రైల్వే రెండవ లైన్ లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రకటించి కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా గ్రామంలో ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు.

సోమవారం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మండలంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో " ధర్నా " కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం తహశీల్దార్ జగన్ కి మెమోరాండం ఇచ్చినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలుగా వృద్ధులు, వితంతులు, వికలాంగులు, వృత్తిదారులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇప్పుడు ఇస్తున్న డబ్బులకన్నా అదనంగా పెంచి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన ఎందుకు అదనంగా పెంచి నూతన పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అత్యంత కీలకంగా సాగు నీరు కోసం ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టుపై ఈ ప్రభుత్వం వివక్షత చూపుతుందని అన్నారు. కేవలం 500 కోట్ల రూపాయలు కేటాయిస్తే జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా భూమి సేద్యంలోకి వస్తుందని దానివల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. కొంతమేర నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో మండలంలో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని పలు దపాలుగా పోరాటాలు నిర్వహించిన పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఇప్పటికైనా మండలంలోని వివిధ గ్రామాల మధ్యన నిలిచిపోయిన లింకు రోడ్లను పూర్తి చేయాలని, నాగిరెడ్డిపల్లి దగ్గర హైవే రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టు నుండి వివిధ గ్రామాలకు నీళ్లు వెళ్లడానికి రైతుల పొలాల మధ్య నుండి కాలువలు తీశారు కానీ రైతులు కాలువలను దాటడానికి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టలేదని ఇప్పటికైనా ఆయా గ్రామాలలో కాలువల పైన బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామాలలో దోమల నివారణకు దోమల మందును పిచికారి చేయాలని, కోతుల భారీ నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని, భూ పంపిణీ నిషేధము ఎత్తివేసి ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలకు మరియు సాగు భూములకు పంపిణీ చేయాలని కోరారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్న పెరుగుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఉన్న మంచినీటి ఎద్దడిని నివారించి తాగునీరు అందించాలని అన్నారు. గ్రామాలలో వీధిలైట్లు, సీసీ రోడ్లను, మురికి కాలువలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం తగిన సలహాలు సూచనలు తీసుకోవాలని అధికారులను కోరారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడగా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్ మండల కమిటీ సభ్యులు మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, ఎంపీ ఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్, చీమలకొండూరు సీపీఎం శాఖ కార్యదర్శి బోడు ఆంజనేయులు, ఆయా గ్రామాలకు సంబంధించిన పార్టీ నాయకులు, ప్రజలు బండి శ్రీనివాస్, రాగుల పోషయ్య, కిష్టయ్య, తోటకూరి అయిలయ్య, సురుపంగ మల్లేష్, మోత్కుపల్లి స్వామి, సిలివేరు సత్యనారాయణ, బి. గణేష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ ది అలుపెరగని పోరాటం : అనిల్ కుమార్ యాదవ్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు రజతోత్సవ ఉత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు, కేటీఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్పేట్ లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదేశానుసారం పాశ్ కాలని లో బిఆర్ఎస్ పార్టీ జెండాను మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ ఉద్యమ నాయకత్వ పోరట పటిమను కొనియాడారు. ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గం లో పేదల పక్షాన అలుపెరుగని పోరాటం సబితా ఇంద్రా రెడ్డి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లెలగూడ శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ సుర్వి లతా శేఖర్ గౌడ్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ కర్రె వెంకటేష్ కురుమ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్యాట నరసింహ్మా, సీనియర్ నాయకుడు పుప్పాల రామకృష్ణ, కార్మిక విభాగం నాయకులు కేతరాజు శంకర్, స్థానిక నాయకులు సహదేవ్, రూప్ కరణ్, బద్యానాయక్, మహమ్మద్ అలీ, బషీరాభి, శాయి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన డీఈవో

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్)**

నాగర్ కర్నూల్ నూతన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ను సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా అభినందించారు.

డిఇఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు శెట్టి ఉన్నారు.



# శ్రీ పెరుమళ్ళ ఆంజనేయ స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**- దేవస్థాన నూతన అధ్యక్షులుగా ముత్యాల భూపాల్ రెడ్డి**





**చౌటుప్పల్, ఏప్రిల్ 27,క్రైమ్ మిర్రర్ :**
చౌటుప్పల పట్టణం కేంద్రంలోని శ్రీ పేరుమళ్ళ ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, సిఐజి మన్మథ కుమార్ లు పాల్గొనగా వారి సమక్షంలో దేవాలయ నూతన కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థాన నూతన అధ్యక్షులుగా ముత్యాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏ చంద్రయ్య, కే.శివ కుమార్ లు, ప్రధాన కార్యదర్శిగా యెన్నం బాలరాజు, కోశాధికారిగా సామిడి రాఘవరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మహిళా ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దేవాలయం నూతన కమిటీ పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ... నూతన పాలకవర్గం దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ అధ్యక్షులు ముత్యాల హనుమంత్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కౌన్సిలర్ బుడ్డా సురేష్, ఎస్సై అజయ్ భార్గవ్, చేనేత సంఘం అధ్యక్షులు కందగట్టు బిక్షపతి, ఏఎంసీ మాజీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, భారసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్,ఆలె చిరంజీవి కడారి కల్పన యాదవ్, నల్ల పర్వతాలు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి ప్రకాష్, బాల్యం చలపతి, పి శ్రీధర్ బాబు, దేపరాజు, చింతల రాజు, చింతల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 27:**



సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని,



ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తేనే ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# చిరు వ్యాపారులకు అండగా ఉంటాం..

### కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి**

పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు రోడ్ వెడల్పులో భాగంగా చిరు వ్యాపారాలు కోల్పోతున్న వారికీ అండగా ఉంటామని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల అన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చిన్న షాప్ లను సోమవారం వారు పరిశీలించారు. షాప్ లకు పై వరకు గోడను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వ్యాపారులకు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శానావాజ్ ఖాన్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కౌన్సిలర్ లు ఎజాస్,



రాజేష్ కుమార్, మక్బుల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు రావుల చెన్న కేశవులు, పడకంటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పదో వార్డు అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాసచారి నియామకం



**చౌటుప్పల్,ఏప్రిల్ 27,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల మున్సిపాలిటీ పదవ వార్డ్ అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్ చారిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగినది. చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పదో వార్డ్ కౌన్సిలర్ దేప రమ్య రాజు, పదో వార్డ్ మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులుగా కానుగు మధు, ప్రధాన కార్యదర్శిగా దేప నరేష్ , కోశాధికారిగా కైరం కొండ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా ఎండిఖదీర్,ప్రచార కార్యదర్శిగా ఎండిఅజం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన నియామకదారులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చింతల మహేందర్ గోశిక నరసింహ, ఎరుకలసాయి, మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో షీ టీం అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి**

కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నారుల సంరక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై వారు వివరించారు. కార్యక్రమంలో షీ టీమ్స్ సభ్యులు పద్మావతి, వెంకటస్వామి, అంగన్వాడీ టీచర్ అలివేల, పిల్లలు, పిల్లల తల్లులు తదితరులు ఉన్నారు.




## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా : అర్కల కామేష్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** కెసిఆర్ పదేళ్ల పాలనతో తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని మీర్పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాత మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిహెచ్ఎంసి 58, 59, 60 డివిజన్లో మీర్పేట్ చౌరస్తా లలితా నగర్ చౌరస్తా, స్వాగత్ గ్రాండ్, గాయత్రి నగర్ మెయిన్ రోడ్డు, ఆటో స్టాండ్, క్యాంప్ ఆఫీస్ సమీపంలోని దీన్ దయాళ్ నగర్ తదితర ప్రాంతాల్లో అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల గొంతుకలను ఏకం చేసి విప్లవ శంఖం మోగించి సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కలను కేసీఆర్ సాకారం చేశారని,



అగాధాలు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఆ పతాకం తలవంచలేదని అందుకే గులాబీ జెండా తెలంగాణ ప్రజలకు గుండె ధైర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, తీగల విక్రమ్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, నవీన్ గౌడ్, సిద్దాల బీరప్ప, సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, బాలరాజ్, చరణ్ , బస్వప్ప, అవినాష్, సిద్దాల భరత్ , పంతంగి మాధవి, సునీత బాలరాజ్, లతా శేఖర్, వెంకటేష్, రామకృష్ణ , నరసింహ, శ్రీకాంత్ ముదిరాజ్, బలరాం, రజాక్, అర్జున్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గా నక్కరకంటి శ్రీనివాసులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి**

బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి గా నక్కరకంటి శ్రీనివాసులు ఎంపికయ్యారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్ సోమవారం రాష్ట్ర కార్యాలయం లో జరిగినా మెదటి కార్యవర్గ సమావేశంలో శ్రీనివాసులకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని పార్టీని మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. నా మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి హక్కుల పరిరక్షణ కోసం మరింత ఉత్సాహం తో, అంకిత భావంతో పనిచేస్తానని అందుకూ పార్టీ నాయకులు కార్యకర్తలు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## లింగోజిగూడ లో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

### పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ఏప్రిల్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి**

భారత్ రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద తెరాస పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి,నాయకత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు.ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతి, అభివృద్ధి దిశగా భారస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు, రాజశేఖరరెడ్డి,ఆడాల రమేష్,దయానంద్, రాకేష్ ఠాగూర్, జగన్నాద్ రెడ్డి,నర్సింహా గుప్తా,భాస్కర్ గంగపుత్ర, ఇంద్రాజీ, ఆశిష్, నాగేశ్వరావు, శ్రీధర్, ప్రకాష్, శ్రీకాంత్, చిత్రం సాయి,షఫీ,వెంకట్ రెడ్డి, రాజేందర్, ప్రసాద్, యశ్వంత్, రుద్ర శ్రీను,అనిల్,వెంకటేష్ గౌడ్, దిలీప్, అనూప,విజయ్ గౌడ్, దేవి,లక్ష్మి మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

